# Shri PiyushGoyal appointed as India's G20 Sherpa

September 07, 2021

# భారత్ తరఫున జీ20 షెర్పాగా శ్రీ పియూష్ గోయల్ నియామకం

సెప్టెంబర్ 07, 2021

కేంద్ర వాణిజ్య & పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార & ప్రజా పంపిణీ, అలాగే టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్, జీ20 కోసం భారత్ తరఫున షెర్పాగా నియమితులయ్యారు.

ప్రపంచంలోని 19 దిగ్గజ ఆర్థిక వ్యవస్థలు అలాగే యూరోపియన్ యూనియన్‌ను కలిసికట్టుగా ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రధానమైన అంతర్జాతీయ కూటమిగా జీ20 నిలుస్తోంది. ఇందులోని సభ్య దేశాల మొత్తం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ), ప్రపంచ జీడీపీలో 80 శాతం పైగా వాటాను కలిగి ఉంది, అలాగే ప్రపంచ వాణిజ్యంలో 75 శాతం మరియు ప్రపంచ జనాభాలో 60 శాతం వాటా ఈ సభ్య దేశాలదే కావడం గమనార్హం.

2014 నుంచి జీ20 సదస్సులకు భారత్ తరఫున ప్రధాన మంత్రి మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

తదుపరి జీ20 సదస్సు ఇటలీ అధ్యక్షతన 2021 అక్టోబర్ 30-31 తేదీల్లో జరగాల్సి ఉంది.

1999లో జీ20 ఆవిర్భావం నుంచి భారత్ ఇందులో సభ్య దేశంగా కొనసాగుతోంది. 2022 డిసెంబర్ 1 నుంచి భారత్ జీ20కి అధ్యక్షత వహించనుంది అలాగే 2023లో మొట్టమొదటిసారిగా జీ20 నాయకుల సదస్సును నిర్వహించనుంది.

2021 డిసెంబర్ 1 నుంచి 2024 నవంబర్ 30 వరకు జీ20 త్రయం (గడిచిన, ప్రస్తుత, రాబోయే జీ20 అధ్యక్ష దేశాలు)లో భారత్ భాగం కానుంది.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 07, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.